

## మండల స్థాయి క్రీడలను విజయవంతం చేయాలి

**మాసాయిపేట, జనవరి 27 ప్రజాస్వరం :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న 2వ ఎడిషన్ సి ఎం కప్ 2025 లో భాగంగా ఈ నెల 30 నుండి 31 వరకు మాసాయిపేట మండల స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి శ్రీ విఘ్నేశ్వర్ తెలిపారు. మండల కేంద్రం లో వివిధ గ్రామాల సర్పంచ్ లు మరియు కార్యదర్శులతో నేడు నిర్వాహక సమావేశం నిర్వహించి క్రీడల నిర్వహణ కు చేయవలసిన ఏర్పాట్లపై సమీక్ష చేశారు. ఈ నెల 30 నాడు వాలీబాల్ 31 నాడు కబడ్డీ మరియు ఖో ఖో క్రీడలను స్థానిక ఉన్నత పాఠశాల మైదానం లో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో విఘ్నేశ్వర్ తెలిపారు. గ్రామ స్థాయిలో జరిగిన క్రీడల లో గెలుపొందిన జట్లు మండల స్థాయిలో పాల్గొని క్రీడలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమ లో మాసాయిపేట ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీ శ్యామ్ సుందర్ శర్మ ,మాసాయిపేట సర్పంచ్ శ్రీ వీరన్నగారి కృష్ణా రెడ్డి , బొమ్మరం మరియు చెట్ల తిమ్మయిపల్లి సర్పంచ్ లు మరియు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసికోల్లాసం




- **సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి**

**గజ్వేల్ జనవరి 27 (ప్రజాస్వరం):**

క్రీడలు మానసిక ఉల్లాసనికి దోహద పడుతాయని వర్గల్ మండలం సీతారాంపల్లిలో సీఎం కప్ గ్రామస్థాయి క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి యాదగిరి మాట్లాడుతూ..క్రీడలు శారీరకధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. క్రీడలు శారీరక మానసిక వికాసానికి మార్గదర్శం కావలని, గెలుపు ఓటములు జీవితంలో భాగమేనని ప్రతి ఒక్కరూ క్రీడా ఉత్సాహాన్ని స్వీకరించాలన్నారు. ఈ ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం



- **పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**

**వికారాబాద్, జనవరి 27 (ప్రజా స్వరం):**

రూ.7.50 కోట్లతో నూతన మున్సిపల్ భవనం నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి భూమి పూజ చేశారు. పరిగి పట్టణంలో రూ.7 కోట్ల 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన మున్సిపల్ భవనం నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులు,అధికారులతో కలిసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మున్సిపల్ ప్రజలకు అన్ని విధాల సౌకర్యాలు, వసతులు, సేవలు అందించాలనే ఉద్దేశంతో ఆధునిక సౌకర్యాలతో కూడిన పరిపాలన భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు.ఈ భవనంలో అన్ని విభాగాల కార్యాలయాలను ఏర్పాటు చేసి ప్రజలందరికీ ఒకే చోట మెరుగైన సేవలు అందించే విధంగా కృషి చేస్తామని అన్నారు.ఈ భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చేయించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## వివిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలి



- **వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్**

**వికారాబాద్, జనవరి 27(ప్రజా స్వరం):**

వికారాబాద్ మండలం సిద్ధులూరు గ్రామంలో మంగళ వారం వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జాదవ్ ధారాసింగ్ నాయక్ ఆధ్వర్యంలో వి బి జి రాంజీ. వద్దు.ఎంఎన్ఆర్ఇజీఎస్ .ముద్దు అన్న నినాదంతో చేపట్టిన జాతీయ స్థాయి ఆందోళన వికారాబాద్ మండలం సిద్ధులూరు గ్రామంలో నిర్వహించారు .ఉపాధి హామీ కూలీలతో పాటు గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి కేంద్ర ప్రభుత్వం తెస్తున్న కొత్త విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని గ్రామ సభ నిర్వహించిడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ కాంగ్రెస్ ఏఐసీసీ సెక్రెటరీ విశ్వనాథం గారు, కోలుకుంద సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు B. రాజశేఖర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ M. శ్రీనివాస్, ఆర్టీఏ మెంబర్ జాఫర్, మాజీ జడ్పీటీసీ మహిపాల్, కిషన్ నాయక్ మార్కెట్ కమిటీ చైర్మన్, మల్లేశం, ప్రభాకర్ మాజీ సర్పంచ్ మల్లేశం, వివిధ గ్రామ సర్పంచ్ లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన




- **అపార్టి ఎన్నికల ఇంచార్జి ఆకుల రవీందర్**

**తాండూరు. జనవరి 27( ప్రజా స్వరం,):**

త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో జనసేన పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెడతామని ఆ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి ఆకుల రవీందర్ తెలిపారు. వచ్చేనెల 11న మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తాండూరులో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. జనసేన పార్టీ ముఖ్య ఉద్దేశం కుల, మత, విభేదాలకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలతో మమేకమై అవినీతి రాజకీయాలకు దూరంగా ఉంటూ, ప్రతి సామాన్య వ్యక్తికి కూడా ప్రభుత్వ ఫలాలు అందే విధంగా చూడడమే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయం అని అన్నారు. అందుకోసమే ప్రతి కార్యకర్త పనిచేస్తాడని ఆయన తెలిపారు. తాండూరు మున్సిపల్ పరిధిలో ప్రధాన కాంగ్రెస్ , బీఆర్ఎస్, బిజెపి పార్టీలకు ధీటుగా జనసేన పార్టీ అభ్యర్థులు ఎన్నికల్లో గట్టి పోటీ ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఇంచార్జ్ ఆకుల రవీందర్, భాను ప్రకాష్, శశిధర్, అమ్రేష్, వెంకట్, ఉదయరెడ్డి, రమేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ ఏసీపీగా చక్రపాణి

**జవహర్ నగర్, జనవరి 27, (ప్రజాస్వరం):**

మల్కాజ్గిరి పోలీస్ కమిషనరరేట్ లో కొత్తగా ఏర్పడిన జవహర్ నగర్ డివిజన్ కు నూతన ఏసిపి గా ఎస్.చక్రపాణి నిమిస్తూ మల్కాజ్గిరి పోలీస్ కమిషనర్ నియమించారు. మంగళవారం జవహర్ నగర్ లోని కార్యాలయంలో ఎస్. చక్రపాణి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన పరిధిలోని పోలీస్ స్టేషన్లో శాంతిభద్రతలు కాపాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు.





టి జి డి సి ఎ.. తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ ఎక్స్ బ్రాంచ్ డిప్యూటీ కలెక్టర్స్ అసైసియేషన్ 2026 డైరి ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.అదనపు కలెక్టర్లు రాజేశ్వరి, సుధీర్, డి ఆర్ ఓ మంగీ లాల్,ఆర్ డి ఓ వాసు చంద్ర, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి రాజా రత్నం, డి టి డి ఓ కమలాకర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

- ప్రజాస్వరం, వికారాబాద్

# ఆభరణాల కోసం మహిళ దారుణ హత్య

- **ఇద్దరు నిందితుల రిమాండ్**
- **ఒకరిపై రౌడీషీట్ ఓపెన్**
- **వివరాలు వెల్లడించిన తాండూరు డి.ఎస్.పి నర్సింగ్ యాదయ్య**

**తాండూరు, 27 జనవరి, (ప్రజా స్వరం) :**

మహిళ వద్ద ఉన్న బంగారు వెండి నగలు తస్కరించేందుకు ఆమెను దారుణంగా హత్య చేసిన కేసును పోలీసులు ఛేదించారు. హత్య కేసు కు సంబంధించిన వివరాలను వికారాబాద్ జిల్లా తాండూర్ డిఎస్పి నర్సింగ్ యాదయ్య, రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్సై శంకర్ తో కలిసి మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. యాలాల మండలం పగడాల గ్రామానికి చెందిన బందెమ్మ(54) తాండూర్ పట్టణంలో అడ్డా కూలిగా పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. అయితే ఆమె వద్ద ఉన్న బంగారు, వెండి నగలను తస్కరించేందుకు అడ్డా కూలీలుగా పని చేస్తున్న పెద్దముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన మాల నరసింహులు మరియు కర్ణాటక రాష్ట్రం, బసవ కళ్యాణ్, చరణ్ నగర్ కు చెందిన కిషోర్ సిందే ఇద్దరు కలిసి ఈనెల 22వ తేదీన కూలి పని ఉందంటూ నమ్మించి బందెమ్మను పెద్దేముల్ మండలం రేగోండి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి కత్తితో పొడిచి హత్య చేశారు .అనంతరం ఆమె వద్ద ఉన్న 22 గ్రాముల బంగారం, 30 తులాల వెండి ఆభరణాలను తీసుకొని పారిపోయి రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి లోని ఓ బంగారు దుకాణంలో 49 వేల రూపాయలకు నగలను విక్రయించారు.ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు పట్టణంలోని పలు కూలి అడ్డాల వద్ద ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించగా బందేమ్మను తీసుకెళుతున్న ఇద్దరినీ గుర్తించి విచారణ చేయగా నేరం చేసినట్లు ఒప్పుకోవడంతో పాటు చోరీ చేసిన నగలను స్వాధీనం చేసుకొని నర్సింలు, కిషోర్ షిండే ను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నర్సింలు 2022 సంవత్సరం ఓ మహిళను యాలాల మండలం రాస్నం అటవీ ప్రాంతంలో ఇదే తరహాలో హత్య చేసి జైలుకు వెళ్లి వచ్చాడు. నరసింహులు పై రెండు మర్డర్ కేసులు నమోదు కావడంతో అతడి పై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని డిఎస్పి తెలిపారు.ఈ కేసులో నిందితులను అదుపులోకి తీసుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన హెడ్ కానిస్టేబుల్ దస్తప్ప, కానిస్టేబుల్స్ మున్నప్ప, ప్రతాప్ సింగ్, కృష్ణారెడ్డి, అంజాద్ లను డి.ఎస్.పి అభినందించి రివార్డులను అందించారు.




## నాఫెడ్ ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ద్వారా 7 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

**వికారాబాద్, జనవరి 27(ప్రజా స్వరం) :**

జిల్లాలో రైతుల సౌకర్యార్థం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ తహిమీనా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నాఫెడ్ ఆధ్వర్యంలో మార్క్ఫెడ్ ద్వారా ఏడు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మార్క్ హెడ్ జిల్లా మేనేజర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కొడంగల్, మర్పల్లి, తాండూర్, పరిగి , వికారాబాద్, దారూర్, పూడూరులలో గల పిఎపిఎస్, డిసిఎంఎస్ లు 7 కేంద్రాల ద్వారా కందులు కొనుగోలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. రైతులకు కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన కందులకు క్వింటాలు కు 8 వేల రూపాయల కనీస మద్దతును చెల్లించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రైతులు ప్రభుత్వం కల్పించే ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులు ఎవరు కూడా దళారుల ద్వారా మోసపోకూడదని జిల్లా మేనేజర్ సూచించారు.

## మెగా 9 నాదం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మాజీ డిప్యూటీ స్పీకర్

**రామాయంపేట, జనవరి 27( ప్రజాస్వరం) :**

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్ రెడ్డి,మెదక్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి,పట్టణ నాయకులతో కలిసి మేఘ9 నాదం క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె. జితేందర్ గౌడ్, వైస్ చైర్పర్సన్ పుట్టి.విజయలక్ష్మి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బాదే. చంద్రం, నాయకులు కన్నపురం.కృష్ణ గౌడ్, ఉమామహేశ్వర్,నర్సారెడ్డి, అబ్దుల్ అజీజ్,రంజిత్ గౌడ్, శ్రీకాంత్ సాగర్, శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## సమ్మక్క సారక్క జాతరకు మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వానం



**అమీన్పూర్, జనవరి 27(ప్రజా స్వరం):**

అమీన్పూర్ డివిజన్ పరిధిలో శ్రీ శ్రీ శ్రీ సమ్మక్క సారక్క జాతర మహోత్సవం సందర్భంగా అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగా రెడ్డి నివాసంలో బోనాల కార్యక్రమం జరిగింది. ఇందులో మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి జాతరకు ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరు చంద్రకళ గోపాల్, బిజిలి రాజు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502336. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502336,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2006/17154, CELL : 8008609999